క్లుప్తంగా

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా ధనుంజయగౌడ్



ధనుంజయగౌడ్‌కు నియామకపత్రం అందిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు

దురాజ్‌పల్లి : భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పొలగాని ధనుంజయగౌడ్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యారెడ్డి ఉత్తర్వులు జారీ చేయగా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు శుక్రవారం నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, జిల్లా కోశాధికారి సుసిందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అబీద్, చల్లమల్ల నరసింహ, శివ పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం



తుంగతుర్తిలో క్రీడలను ప్రారంభిస్తున్న డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి : క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో క్రీడాపోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లాస్థాయి క్రీడలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ బోయిన్ లింగయ్య, ప్రధానోపాధ్యాయుడు యాకయ్య, పీఈటీలు సుభాషిని, కలమ్మ, శ్రీనివాస్, జ్యోతి, మహేందర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లులు వచ్చేశాయ్

అర్వపల్లి : మధ్యాహ్న భోజన బిల్లులు కొంత వరకు వచ్చేశాయి. జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా 32 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అన్ని పాఠశాలల్లో ఏజెన్సీలు వంటలు చేస్తున్నాయి. ప్రభుత్వం గతేడాది అక్టోబర్ నుంచి ఏప్రిల్ వరకు ఏజెన్సీలకు ఇవ్వాల్సిన రూ.9,34,663లను విడుదల చేసింది. ఈ సొమ్మును మధ్యాహ్న భోజన ఏజెన్సీల ఖాతాలకు జమచేస్తుంది. ఈ విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి ఆగస్టు నెల వరకు భోజన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. పెండింగ్ బిల్లులను కూడా వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీల మహిళలు కోరుతున్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా కొండవేని అంజిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్, నాయిని కృష్ణ, సజ్జన్‌కుమార్, శ్రీనివాస్, బండెల రవి, దయాకర్, వంశీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకురాలికి పలువురి నివాళి

అర్వపల్లి : కొమ్మాల గ్రామానికి చెందిన అర్వపల్లి శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన డైరెక్టర్ రాచకొండ వీరభద్రం తల్లి, సీనియర్ నాయకురాలు రాచకొండ వెంకటమ్మ సంతాప కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, జిల్లా నాయకుడు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగధేరి వెంకటమ్మ, కుక్కడపు సైదులు, శ్రీనివాస్‌రెడ్డి, గంగధేరి శ్రీనివాస్, ప్రవీణ్, వీరారెడ్డి, విజయ్, శ్రీనివాస్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

కేసులను తొలగించాలి

మద్దిరాల : డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్‌పై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని తెలంగాణ గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం మండల అధ్యక్షుడు గుండాల లింగయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిరసన తెలియజేసి మాట్లాడారు. కేసులను తొలగించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చెవిటి కొమరయ్య, భూతం వీరయ్య, కాడబోయిన మల్లయ్య, పచ్చిపాల వెంకన్న, వల్లపు అవిలయ్య, భూతం లింగయ్య, కొమ్ము లింగయ్య, నర్సయ్య, దేవలింగం, సోమయ్య, సురేష్, అశోక్, నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల అరెస్టు

నూతనకల్ : ఎమ్మెల్యే అక్రమాలపై తుంగతుర్తిలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు తరలివెళ్తున్న నాయకులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, పార్టీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, మారగాని ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫైర్‌స్టేషన్ ఏర్పాటుపై పట్టింపేదీ..

- తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో లేని అగ్నిమాపక కేంద్రం
- ప్రమాదం జరిగితే సూర్యాపేట నుంచి ఫైరింజన్ వచ్చేసరికి భారీగా నష్టం
- తుంగతుర్తిలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రజల వేడుకోలు



సూర్యాపేటలోని ఫైర్ స్టేషన్

తుంగతుర్తి : పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నచందంగా మారింది తుంగతుర్తి నియోజకవర్గ పరిస్థితి. పేరుకే నియోజకవర్గం కానీ ఇక్కడ తగిన మౌలిక వసతులు లేకపోవడం గమనార్హం. నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో ఎలాంటి అగ్ని ప్రమాదం జరిగినా సమీపంలో ఫైర్‌స్టేషన్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నియోజకర్గంలోని పలు గ్రామాల్లో గత వేసవిలో వేలమోపుల గడ్డివాములు, పలువురి ఇళ్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన సంఘటనలు ఉన్నాయి. ఆ సమయంలో ఫైరింజన్‌లు అందుబాటులో లేకపోవడంతో బాధితులకు తీవ్ర నష్టంవాటిల్లింది. రావులపల్లి ఎక్స్‌రోడ్డు తండాలో విద్యుదాఘాతంతో ఒకరి పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. ఫైర్‌స్టేషన్ అందుబాటులో ఉంటే కొంత వరకైన నష్టం తప్పేది. కానీ సూర్యాపేటలోని ఫైర్‌స్టేషన్ నుంచి ఫైరింజన్ రావాల్సి ఉండడంతో ఆలోగా జరగాల్సిన ప్రమాదం పూర్తిగా జరుగుతోంది. తర్వాత ఫైరింజన్ వచ్చినా ఫలితం లేకుండాపోతోందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫైరింజన్ సూర్యాపేట నుంచి నియోజకవర్గ కేంద్రానికి చేరుకునే సరికి గడ్డివాములు పూర్తిగా కాలిబూడిదైన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇటీవల తుంగతుర్తి మండలంలోని సంగెం, నాగారం మండల కేంద్రాల్లో అగ్ని ప్రమాదంలో రెండు ఇళ్లు దగ్ధమయ్యాయి. ఆ సమయంలో ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించగా ఫైరింజన్ వచ్చేసరికి ఆలస్యమైంది. దీంతో ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. తుంగతుర్తి పట్టణం మిగతా మండలాలకు మధ్యలో ఉండడంతో ఈ ప్రాంతంలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేస్తే చుట్టుపక్క మండలాలకు అందుబాటులో ఉండి అగ్ని ప్రమాదాలను నివారించడానికి వీలుంటుందని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా తుంగతుర్తిలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని అధికారులు, పాలకులను నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఫైర్‌స్టేషన్ లేకపోవడంతో ఇబ్బందులు అవుతున్నాయి. నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని నివారించలేకపోతున్నాం. సూర్యాపేటలో ఉన్న ఫైర్‌స్టేషన్ నుంచి ఫైరింజన్ 40 కిలోమీటర్ల దూరం వచ్చేసరికి అగ్నిప్రమాదాల వల్ల నష్టం పూర్తి స్థాయిలో జరుగుతోంది. అధికారులు స్పందించి తుంగతుర్తిలో ఫైర్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి.

- తుమ్మ రామస్వామి, వైఎస్సార్‌టీపీ జిల్లా నాయకుడు

యాదవుల సంక్షేమానికి పెద్దపీట



మాట్లాడుతున్న ఎంపీ లింగయ్యయాదవ్

భానుపురి : సీఎం కేసీఆర్ యాదవుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన యాదవుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డి వల్ల సూర్యాపేటలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఎవరైనా బీఆర్ఎస్‌లో ఉంటూ పార్టీని దెబ్బ కొట్టాలని చూస్తే ఊరుకునేది లేదని తెలిపారు. మంత్రి జగదీష్ రెడ్డి సహకారంతో యాదవులమంతా కలిసికట్టుగా ముందుకుపోదామని పిలుపునిచ్చారు. కాగా పలువురు యాదవులు ఈ సమావేశంలో మాట్లాడుతూ యాదవులకు బడుగుల లింగయ్యయాదవ్, వట్టె జానయ్యయాదవ్ ఏమీ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, యాదవ సంఘం నాయకులు మన్నె లక్ష్మీనర్సయ్యయాదవ్, కోడి సైదులు, జటంగి వెంకటేశ్వర్లు, చౌడయ్య యాదవ్, గొద్దేటి సైదులు, కడారి సతీష్ యాదవ్, మట్ట రాజుయాదవ్, మద్ది శ్రీనివాస్‌యాదవ్, మండది కృష్ణ, ఆయా మండలాల యాదవ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వంట కార్మికులకు చీరలు

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంటలు చేసే కార్మికులకు ప్రభుత్వం చీరలు అందజేస్తోంది. జాజిరెడ్డిగూడెం మండలంలోని 32 ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 52 మంది వంట కార్మికులు పనిచేస్తుండగా వారందరికీ చీరలు వచ్చాయి. ఈ చీరలను గ్రామాల వారీగా పాఠశాలల్లో పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ బి. బాలునాయక్ తెలిపారు. మధ్యాహ్న భోజన వంట సిబ్బందికి చీరలు పంపిణీ చేయడం ఇదే మొదటిసారి.

బీజేపీ ఆధ్వర్యంలో మట్టి సేకరణ



మట్టి సేకరిస్తున్న కడియం రామచంద్రయ్య

తిరుమలగిరి : బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ.నడ్డా పిలుపుమేరకు బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో శుక్రవారం తొండ గ్రామంలో ఇంటింటి మట్టి సేకరణను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తిరుమలగిరి రూరల్ అధ్యక్షుడు బంగారాజు, తొండ గ్రామ శాఖ అధ్యక్షుడు సోమయ్య, నరేష్, శ్రీను, వెంకటయ్య, ధనలక్ష్మి, జయమ్మ, భారతమ్మ, అంజమ్మ, మాధవి, జానకి తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలతో పునీతమైన అన్నారం



అంతిమయాత్రలో పాల్గొని మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు



లక్ష్మమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న చెరుపల్లి సీతారాములు, తదితరులు

పెన్‌పహాడ్ : అన్నారం గ్రామం అమరవీరుల త్యాగాలతో పునీతమైందని, అమరుల స్ఫూర్తితో ఉద్యమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అన్నారం గ్రామ మాజీ సర్పంచ్, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ధనియాకుల లక్ష్మమ్మ మృతదేహాన్ని శుక్రవారం వారు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన అంతిమయాత్రలో మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్నారం గ్రామానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. గ్రామం ధనియాకుల గుర్వయ్య, శౌర్యాల సైదయ్య, నకిరేకంటి వెంకటేశ్వర్లు వంటి గొప్ప నాయకులను కోల్పోయిందన్నారు. గ్రామంలో అనేక నిర్బంధాలను, శత్రువుల దాడులను తట్టుకొని నేటికీ ఎర్రజెండా ప్రజల మధ్యన పోరాడుతుండడం అభినందనీయమని తెలిపారు. లక్ష్మమ్మ సర్పంచ్‌గా పనిచేసి గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అదేవిధంగా పలువురు నాయకులు ధనియాకుల లక్ష్మమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, తూముల భుజంగరావు, సర్పంచ్ ధనియాకుల కోటమ్మ, జెడ్పీటీసీ మామిడి అనిత, పటేల్ లావణ్య, రణపంగ కృష్ణ, ములకలపల్లి రాములు, నెమ్మాది వెంకటేశ్వర్లు, యాదగిరిరావు, మట్టపెల్లి సైదులు పాల్గొన్నారు.

6న ధర్నాను విజయవంతం చేయాలి

నూతనకల్ : సీలింగ్ యాక్ట్ చట్టానికి పూర్వం భూములు కొనుగోలు చేసిన రైతులకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని ఈ నెల 6న తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీపీఎం, సీపీఐ నాయకులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ధర్నా కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మూరగుండ్ల లక్ష్మయ్య, రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లు నాగార్జునరెడ్డి, ఎం. డేవిడ్‌కుమార్, తొట్ల ప్రభాకర్‌గౌడ్, మట్టిపల్లి సైదులు, బొడ్డు శంకర్, పులుసు సత్యం, పెద్దింటి రంగారెడ్డి, శంకర్‌రెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై తప్పుడు ప్రకటనలు చేస్తే సహించం



తుంగతుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

తుంగతుర్తి : ఎమ్మెల్యే కిషోర్‌పై బీజేపీ నాయకులు తప్పుడు ప్రకటనలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. ఎమ్మెల్యేకు మూడవసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా టికెట్ రావడం, గ్రామ పంచాయతీలకు రూ.10లక్షల నిధులు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం తుంగతుర్తిలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కిషోర్‌ను మూడోసారి గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, మండల రైతుబంధు కోఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్, కటకం వెంకటేశ్వర్లు, గోపగాని రమేష్‌గౌడ్, గోపగాని శ్రీనివాస్‌గౌడ్, పులుసు వెంకటనారాయణగౌడ్, ముత్యాల వెంకటేశ్వర్లు, గొడిచర్ల సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష ఆర్థికసాయం అందజేత



భానుపురి : ఆర్థికసాయం అందిస్తున్న సభ్యులు

భానుపురి : 20 నెలల పాప చికిత్స నిమిత్తం సూర్యాపేటకు చెందిన బ్లడ్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. వివరాల ప్రకారం.. నల్లగొండ మండలం దోమలపల్లి గ్రామానికి చెందిన తుపాకీ శంకర్, పూజిత దంపతులకు 20 నెలల క్రితం పాప జన్మించింది. ఆ పాపకు బ్రెయిన్‌లో క్యాన్సర్‌గడ్డ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆపరేషన్ కోసం రూ.10లక్షల ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన శంకర్ ఆర్థిక స్తోమత లేనికారణంగా బ్లడ్ సోల్జర్స్ ఫౌండేషన్‌ను సంప్రదించగా వారు దాతల సహకారంతో రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట బ్లడ్ సోల్జర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు నసీర్‌బాబా, ఆపద్బాంధవుడు ఫౌండేషన్ అధ్యక్షుడు శశికుమార్, ఉపాధ్యక్షుడు సంజు గణేష్, ప్రాణదాతలు ఫౌండేషన్ అధ్యక్షుడు మెరుగుమళ్ల రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

రూ.10వేల సాయం..

నూతనకల్ : తాళ్లసింగారం గ్రామానికి చెందిన గునగంటి సోమయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. సర్పంచ్ చూడి లింగారెడ్డి 50కేజీల బియ్యం, బీఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షుడు పన్నాల సైదిరెడ్డి రూ.10వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లూరి సైదులు, ఉప సర్పంచ్ మరికంటి పరమేష్, గుండు లింగయ్య, మరికంటి చిరంజీవి, శ్యామల రంగారెడ్డి, చూడి రవీందర్‌రెడ్డి, వాడపల్లి వెంకన్న, పతంగి లింగయ్య పాల్గొన్నారు.

నాగారం : ఈటూరుకు చెందిన ఉప్పుల శివ ఇటీవల ఫణిగిరి స్టేజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. అతడు హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సందర్భంగా ఈటూరుకు చెందిన టెక్నో డీడ్ ఐటీ కంపెనీ చైర్మన్ వంగూరి దామోదర్ శుక్రవారం ఉప్పుల శివను ఆస్పత్రిలో పరామర్శించారు. రూ.10,000 ఆర్థికసాయం అందజేశారు. ఆయనతో పాటు వంగూరి సోమయ్య, తీగుళ్ల నర్సయ్య, కన్నెబోయిన రమేష్, తీగుళ్ల రామచంద్రు ఉన్నారు.

మత్స్యశాఖ నూతన కమిటీల ఎన్నిక



తుంగతుర్తి : అన్నారంలో నూతన కమిటీని అభినందిస్తున్న కడియం రామచంద్రయ్య

తుంగతుర్తి : అన్నారంలో శుక్రవారం మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షుడిగా కుంట్ల సత్తయ్య, మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుంట్ల దయాకర్, బంగారు రాజు, బాలకృష్ణ, నరేష్, శ్రీను, సత్తయ్య, నరేష్, శంకరయ్య, హరీష్, రాజు, వెంకన్న, సోమమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల : వల్లభాపురం గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు, అధ్యక్షుడిగా ఊరడి రాములు, ప్రధాన కార్యదర్శిగా గుండు యాదగిరి, ఉపాధ్యక్షుడిగా అమ్మటి వెంకన్న, డైరెక్టర్లుగా గోనెల లక్ష్మయ్య, దాసరి నాగరాజు, నాశబోయిన సుధాకర్, గుడిసె యల్లయ్య, శంకర్, జయమ్మ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా పల్లెటి ఆనంద్ వ్యవహరించారు.

నామినేషన్ల స్వీకరణ

నాగారం : మండల పరిధిలోని ఈటూరు గ్రామ మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం ఎన్నికలకు జిల్లా ఎన్నికల అధికారి అశోక్‌కుమార్ అభ్యర్థుల నుంచి శుక్రవారం నామినేషన్లు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం ఎన్నికలకు మొత్తం 22 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు తెలిపారు. ఈ నెల 2న నామినేషన్లను పరిశీలించి, పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామన్నారు. 3న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, 8న బ్యాలెట్ పద్ధతిన పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకారం సంఘం నాయకులు పాల్గొన్నారు.



చివ్వెంల : ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు



నాగారం : నామినేషన్లు స్వీకరిస్తున్న అధికారి

న్యాయం చేయాలని ఆర్డీఓకు వినతి



వినతిపత్రం అందజేస్తున్న తుంగతుర్తి వాసులు

తుంగతుర్తి : డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ బాధితుల్లో తుంగతుర్తి మండలానికి చెందిన 50మందికి పైగా ఉన్నామని, తమకు న్యాయం చేయాలని శుక్రవారం ఆర్డీఓ వీరబ్రహ్మచారిని పలువురు తుంగతుర్తి వాసులు కోరారు. శుక్రవారం తుంగతుర్తిలో ఆర్డీఓ వీరబ్రహ్మచారికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. తాము కొనుగోలు చేసిన ప్లాట్లలో జానయ్య అనుచరులు బెదిరిస్తున్నారని అన్నారు. ఈ విషయమై ఇటీవల కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తాము కొనుగోలు చేసిన ప్లాట్లను ఇప్పించి న్యాయం చేయాలని కోరారు.

వట్టె జానయ్య యాదవ్ లొంగిపోవాలి



బాధితులతో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

సూర్యాపేట రూరల్ : వట్టె జానయ్య యాదవ్ తక్షణమే లొంగిపోయి బాధితులకు న్యాయం చేయాలని ఓయూ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని గాంధీనగర్‌లో బాధితుల ఇళ్లకు వెళ్లి వారికి ధైర్యం ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బాధితుల కష్టాలను చూస్తుంటే బాధగా ఉందన్నారు. జానయ్య యాదవ్ తప్పు చేయకపోతే అజ్ఞాతంలోకి పోవాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని మండిపడ్డారు. రాజకీయాలను పక్కన పెట్టి వెంటనే బేషరతుగా లొంగిపోవాలని అన్నారు. బాధితులను కలిసిన వారిలో టీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు నల్లగొండ అంజియాదవ్, మల్లేపల్లి శివ, సంతూ యాదవ్, గోసంగి శ్రీను, పేర్ల అంబేద్కర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం

అర్వపల్లి : అర్వపల్లి గ్రామపంచాయతీ స్వీపర్ చిప్పలపల్లి మారయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మారయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, పంచాయతీ కార్యదర్శి మాగి నాగయ్య, కోఆప్షన్ సభ్యుడు దావుల గోపాల్, బిల్ కలెక్టర్ సాయిని యాగానందం, సిబ్బంది దేవరకొండ నర్సయ్య, రేణుక, వాకిటి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన ఉండాలి



తుంగతుర్తిలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూసిబ్బంది

తుంగతుర్తి : ప్రతి ఒక్కరూ ఓటుహక్కుపై అవగాహన కలిగి ఉండాలని ఆర్డీఓ వీర బ్రహ్మచారి అన్నారు. మండల కేంద్రంలో ఓటుహక్కుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించి మాట్లాడారు. 18 సంవత్సరాలు నుండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కుకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ నెల 2, 3 తేదీలలో ప్రతి గ్రామంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటుహక్కు నమోదుకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఓటరు ఓటర్ లిస్టులో తమ పేరును సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు యాదగిరి రెడ్డి, రాంప్రసాద్, రమణారెడ్డి, అమీన్ సింగ్, బ్రహ్మయ్య, శేషగిరిరావు, శ్రీనివాస్, పాల్‌సింగ్, డీటీ హరిచంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

19 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు

తిరుమలగిరి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని, ఇందుకోసం సెప్టెంబర్ 19వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తిరుమలగిరి తహసీల్దార్ రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2, 3 తేదీలలో ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా శని, ఆదివారాల్లో రెండు రోజులపాటు అన్ని గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. ప్రత్యేక ఓటరు నమోదు, సవరణలు చేసుకోవచ్చని సూచించారు.

నల్ల బ్యాడ్జీలు ధరించి ఉపాధ్యాయుల నిరసన



తిరుమలగిరి : తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి : పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ శుక్రవారం తిరుమలగిరి మండలంలోని అన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ మండల అధ్యక్షుడు ఆలకుంట్ల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.రమేష్, మండల అసోసియేట్ అధ్యక్షుడు సీహెచ్.పుల్లయ్య, సీనియర్ సభ్యులు ఎస్.వెంకటేశ్వర్లు, బ్రహ్మం, సత్యనారాయణ పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

మద్దిరాల : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు రమావత్ రమేష్ అన్నారు. శుక్రవారం పెన్షన్ విద్రోహ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, లింగయ్య, పాషా, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు దేశభక్తి కలిగి ఉండాలి



తుంగతుర్తి మైనార్టీ గురుకుల పాఠశాలలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ సీతయ్య

తుంగతుర్తి : విద్యార్థులు చదువుతోపాటు దేశభక్తిని కలిగి ఉండాలని మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని మైనారిటీ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో అమరులయ్యారని అన్నారు. 1942 సెప్టెంబర్ 1న ఇండియన్ నేషనల్ ఆర్మీ ఏర్పడి బ్రిటిష్ వారితో పోరాటం చేసిందన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి రెండో ప్రపంచ యుద్ధ కాలంలో వీరోచితంగా పోరాటం చేశారని తెలిపారు. ఇటీవల కల్నల్ సంతోష్ బాబు దేశ సరిహద్దులో చైనా సైన్యంతో పోరాడి అమరుడయ్యాడని అన్నారు. వారి స్ఫూర్తితో దేశభక్తిని పెంపొందించుకొని దేశ సేవ చేసేందుకు ప్రతిఒక్కరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఎండీ నసీరుద్దీన్, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు నసీర్, అధ్యాపకులు అబ్దుల్ ముజీబ్, నసిర్, ఫిరోజ్ ఖాన్, బాలా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మరింత సేవ

సూర్యాపేట : పేదల కోసం ప్రీతమ్‌జోనా ఫౌండేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతుందని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి ప్రకాష్ అన్నారు. శుక్రవారం గండూరి ప్రీతమ్‌జోనా 3వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పీఎస్ఆర్ సెంటర్, కోర్టు చౌరస్తా, గాంధీ విగ్రహం వద్ద ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సులు అందించే కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కొత్తబస్టాండ్ వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, జాని, సందీప్, శేఖర్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ మండల కోఆర్డినేటర్‌గా వెంకటేష్



తిరుమలగిరి : ఎన్ఎస్‌యూఐ మండల కోఆర్డినేటర్‌గా తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బోడ వెంకటేష్‌ను ఎన్ఎస్‌యూఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్ నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు.

'సంకినేని ఆరోపణలు అవాస్తవం'

భానుపురి : మంత్రి జగదీష్ రెడ్డిపై, తనపై బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు చేసిన ఆరోపణలు సత్యదూరమైనవని సూర్యాపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షుడు బైరు దుర్గయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. తాను భూములను ఎక్కడ కబ్జా చేశానో సంకినేని నిరూపించాలని, ఈ ఆరోపణలను రుజువు చేయకపోతే పరువునష్టం దావా వేస్తానని అన్నారు. సమావేశంలో రాపర్తి సతీష్‌గౌడ్, నర్సింగ్ సైదులుగౌడ్, పల్స నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చని వాతావరణమే లక్ష్యం

సూర్యాపేట రూరల్ : గ్రామాల్లో పచ్చని వాతావరణం ఏర్పాటు చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీఓ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం లక్ష్మీతండాలోని సంపద వనంలో మొక్కలు నాటేందుకు తీసిన గుంతలను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వెంకన్న, ఏఈ రమేష్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

తుంగతుర్తి : వీఓఏలకు వేతనాలు పెంచడంపై హర్షం వ్యక్తంచేస్తూ మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ సైదులు, ఏపీఎం నర్సయ్య, వీఓఏలు లక్ష్మి, విజయలక్ష్మి, రమేష్, ముత్తయ్య పాల్గొన్నారు.



చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న వీఓఏలు